నేటి దినపత్రిక
17వ వసంతంలోకి..
సూర్య
అమరావతి
మంగళవారం 12 డిసెంబర్ 2023 పేజీలు 8

12వ తేదీ నుంచి 16 వరకు

# క్రీడా సంరంభం




- అండర్-19 బ్యాడ్మింటన్ జాతీయ టోర్నమెంటు నిర్వహణకు పూర్తయిన ఏర్పాట్లు
- సిద్దార్థ కళాశాల క్రీడామైదానంలో ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం
- సీఆర్ఎంసీ ఇండోర్ స్టేడియంలో 5 రోజుల పాటు పోటీలు
- టోర్నీ విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీలు
- ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.భానుమూర్తి రాజు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** దేశంలో క్రీడలపరంగా రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగా విజయవాడ వేదికగా అండర్-19 బ్యాడ్మింటన్ జాతీయ టోర్నమెంటు 2

పునర్విభజన చట్టంలోని హామీలు

# నెరవేర్చాలి

**తుఫాను వల్ల వేలాది హెక్టార్లలో పంట నాశనం**

**మిచాంగ్‌ను జాతీయ విపత్తు కింద చూడాలి**

**పార్లమెంటులో మాట్లాడిన గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్**

**గుంటూరు జిల్లా నేటి దిన పత్రిక సూర్య బ్యూరో :** ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదనీ గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ అన్నారు. సోమవారం ఆయన ఈ విషయమై పార్లమెంట్లో మాట్లాడారు. ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన, గ్రాంట్స్, డిమాండ్లు, అదనపు నిధులకు, తెలుగుదేశం పార్టీ తరపున మద్దతు తెలియచేస్తున్నామన్నారు. మిచాంగ్ తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర జిల్లాల్లో వేలాది హెక్టార్లలో పంట నాశనమైంది. రైతులు బాగా నష్టపోయారు దీనిని జాతీయ విపత్తు కింద చూడలిసిన అవసరముంది, ఆంధ్రప్రదేశ్‌కు మధ్యంతర సాయం కోసం రూ. 5000 కోట్లు ఇవ్వాలని గతంలో తాను విజ్ఞప్తి చేసినప్పటికీ, ఇప్పటివరకు కేవలం 500 కోట్ల కంటే తక్కువ మాత్రమే పంపిణీ చేశారు. దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని లేఖ ద్వారా కోరారు. ఏపీలో 22 లక్షల ఎకరాలకు పైగా పంటలు దెబ్బతిన్నాయి, రూ.10, వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్యూ మరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, కేంద్ర బృందా న్ని పంపాలని, ఆపదలో ఉన్న రైతులను ఆదుకోవ డానికి త్వరగా నిధులు విడుదల చేయాలని నేను మిమ్మల్ని వేడు కుంటున్నాను, వారిపై ఆర్థిక ప్రభావం వల్ల వారిలో చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు,దీనిపై కేంద్రం మా నవీయతను చూపించాలని ఆ సభ ద్వారా కోరుతున్నాను. ఆర్థిక మంత్రి జలశక్తి మంత్రిత్వ శాఖ కోసం వివిధ ప్రాజెక్టుల కింద సుమారు రూ.483 కోట్లను కోరడం. మిగతా 2లో






ప్రధాని మోడీ ప్రసంగాన్ని

# తిలకించిన వర్సిటీ విద్యార్థులు

**వికసిత్ భారత్‌లో యువత భాగస్వామ్యం కావాలని పిలుపు**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** 2047 ఏడాది నాటికి భారత దేశం అభివృద్ధి చెందిన జాబితాలో చేరడానికి విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. సోమవారం వికసిత్ భారత్ పై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువతకు దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ప్రధాని సందేశం ఇచ్చారు. ఇందుకోసం కృష్ణా విశ్వవిద్యాలయ మిగతా 2లో...





# ఆందోళన చెందొద్దు

- పంట నష్టం అంచనాలను తయారు చేస్తాం
- ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది
- జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

• వివరాలు 2లో...

పదవికి, పార్టీకీ..

# ఆర్కే రాజీనామా

**మంగళగిరి వైసీపీ సీటు బీసీకే..**

**ఆయోధ్య రామిరెడ్డి**

**గంజి చిరంజీవికి ఇన్‌చార్జ్ అంటూ ప్రచారం**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి ఎమ్మెల్యే అళ్ల రామ కృష్ణారెడ్డి సోమవారం ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో రాజీనామా లేఖను అందచేసిన ఆర్కే తదనంతరం పార్టీకి రాజీనామా లేఖను పంపిచారు. అనంతరం మంగళగిరి ఐబీఎన్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. 2

(మొదటిపేజీ తరువాయి)

## ప్రధాని మోడీ ప్రసంగాన్ని తిలకించిన వర్సిటీ విద్యార్థులు

ఉపకులపతి ఆచార్య జి.జ్ఞానమణి ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 2047 నాటికి మన దేశానికి స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాలు పూర్తి కానున్న సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ కార్యక్రమానికి రూపకల్పన చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులు, యువత సలహాలు, సూచనలు ఇవ్వడానికి ప్రత్యేకమైన ఐడియాస్ 4 హాష్ టాగ్ ఏర్పాటుచేశారు. ప్రధాని సందేశం వినేందుకు విద్యార్థులు, అధ్యాపకులు ఆసక్తి కనబరిచారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుందర కృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారి, అకాడమిక్ ఆడిట్ విభాగం సమన్వయకర్త డా నవీన లావణ్య లత, ఆంగ్ల విభాగం ఆచార్యులు దిలీప్ కుమార్, సిడిసి డీన్ డా రామశేఖర్ రెడ్డి, సహాయ ఆచార్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పునర్విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలి

జరిగినది కానీ, ఏపీలో పోలవరం ప్రాజెక్టుకు పోలవరం మొదటి దశకు 31,625.36 కోట్లు మంజూరు చేసిందని మీడియాలో కథనాలు వచ్చాయి. దీనికి జలశక్తి మంత్రిత్వ శాఖ కూడా ఆమోదం తెలిపిందని భావిస్తున్నాను. నేను గౌరవనీయులకు గుర్తు చేయాలనుకుంటున్నాను. 12,911 కోట్లను ఈ ఏడాది జూన్ 5న విడుదల చేసేందుకు ఆర్థిక మంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటికే 16,119 కోట్ల పనులు పూర్తి కాగా 15 వేల కోట్ల పనులు చేపట్టాల్సి ఉంది. ఆర్థిక మంత్రి ఇప్పటికే 12,911 కోట్లను ఆమోదించినందున ఇప్పుడు, మొదటి దశకు అదనంగా 2,600 కోట్లు అవసరంఉంది, ఎలాంటి జాప్యం లేకుండా ఆ మొత్తాన్ని విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నాను. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదు. ఈ సభలోనే హామీ ఇచ్చిన ఈ పవిత్రమైన వాగ్దానాలు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరుతున్నాను. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, సెక్షన్ 93 ప్రకారం, 13వ షెడ్యూల్ లో పేర్కొన్న విధంగా, 10 సంవత్సరాల కాలం. ముగిస్తుంది, సరిగ్గా చెప్పాలంటే కొన్ని నెలలు మాత్రమే మిగిలి ఉన్నాయి. భారత ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వ అధికారుల మధ్య ఉన్నత స్థాయి సమావేశాలు జరుగుతున్నా, క్షేత్రస్థాయిలో ఏమీ జరగడం లేదు. దుగరాజపట్నం ఓడరేవు భారత ప్రభుత్వ హామీ. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 2018 నాటికి మొదటి దశ పూర్తి చేయాలని చెబుతున్నా.. ఈ ప్రాజెక్టు ఇంకా ప్రారంభం కాలేదు., విశాఖపట్నం, విజయవాడ-గుంటూరు-తెనాలిలో ప్రతిపాదించబడిన మెట్రో రైలు ప్రాజెక్టులు భారత ప్రభుత్వ హామీ. కానీ, ఇవి కూడా ప్రారంభం కాలేదు. కొత్త రైల్వే జోన్ అనేది భారత ప్రభుత్వం యొక్క మరొక హామీ. గతేడాది 106.89 కోట్లు మంజూరయ్యాయి. ఇది ఆదాయ వ్యయాలకు మాత్రమే. 2023-24లో 10 కోట్లు ఇచ్చారు. కానీ ఇంకా వాస్తవరూపం దాల్చలేదు. గ్రీన్‌ఫీల్డ్ క్రూడ్ ఆయిల్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ భారత ప్రభుత్వం యొక్క హామీ. ఏమీ జరగలేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ లో సమాన విద్యావకాశాలు కల్పించేందుకు వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. వాటిని 12, 13వ ప్రణాళికా కాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఆ తర్వాత ప్రణాళికలు రద్దుకావడం, నీతి అయోగ్ అమలులోకి వచ్చినప్పటికీ 10 ఏళ్లలో అంటే 2024 నాటికి వాటిని పూర్తి చేయాల్సి ఉంది,విభజన చట్టం ప్రకారం ఏపీలో ఐఐటీ, ఐఐఎం, ఐఐఐటీ, ఎన్ ఐ టీ, ఐఐఎస్ఈఆర్, సెంట్రల్ యూనివర్సిటీ, పెట్రో యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు కావల్సి ఉంది. పూర్తి కావలిసిన విద్యాసంస్థల నిర్మాణం నత్తనడకన నడుస్తోంది. ప్రధానమంత్రిని నేను కోరుతున్నదల్లా. జూన్ 2024 గడువుకు ముందే భారత ప్రభుత్వం యొక్క హామీలు అమలుచేయమని పార్లమెంట్ సాక్షిగా కోరుతున్నానన్నారు.

## కష్టంలో ఉన్నవారికి చిరు సాయం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** స్థానిక సుకర్లాబాద్ చెందిన కట్టా వెంకట రామయ్య వడ్రంగి పని చేసుకుంటూ జీవ నం సాగిస్తున్నారు. అనుకోకుండా జరిగిన ప్రమాదంతో గాయపడి గత సంవత్సర కాలం నుండి జీవనం సాగించడం ఇబ్బందిగా ఉండటంతో గుర్తించిన వెంకట్రామయ్య కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర వస్తువులు, రగ్గులు, పండ్లు కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా వైద్యశాఖ అధికారి గీతా బాయ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారి అవసరాలు గుర్తించి చిరు సాయం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు విశ్రాంతి ఉపాధ్యాయులు ఆర్‌వివి.వసంతరావు, డీ.జే జగ్గారావు, బొడ్డు తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ తేదీ నుంచి 16 వరకు క్రీడా సంరంభం



(మొదటిపేజీ తరువాయి)

నిర్వహనకు అవకాశం లభించిందని.. ఈ టోర్నీని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీలు బృంద స్ఫూర్తి, సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.భానుమూర్తి రాజు తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి 16 వరకు పటమటలోని సీఆర్ఎంసీ ఇండోర్ స్టేడియంలో జరగనున్న అండర్-19 (బాలురు, బాలికలు) జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంటు నిర్వహణపై పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాలలో ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.భానుమూర్తి రాజు, టోర్నమెంటు కన్వీనర్ సి.శివ సత్యనారాయణరెడ్డి, టోర్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.రవికాంత, పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.భానుమూర్తి రాజు మాట్లాడుతూ 25 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 33 టీమ్స్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. 164 మంది బాలురు, 161 మంది బాలికలు మొత్తం 325 మంది క్రీడాకా రులతో పాటు 100 మంది టెక్నికల్ సిబ్బందికి అవసరమైన భోజన, వసతి, రవాణా తదితర సౌకర్యాలు ఏర్పాటుచేసినట్లు వివరించారు. టోర్నమెంటుకు నేషనల్ అబ్జర్వర్‌గా యూపీకి చెందిన రాజు రాణా హాజరుకానున్నట్లు తెలి పారు. నాలుగు రాష్ట్రాలకు ఒక ప్రత్యేక కోఆర్డినేషనల్ అధికారిగా నియమిం చినట్లు వెల్లడించారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్ష., సిద్ధార్థ అకాడమీ (జనరల్, టెక్నికల్ ఎడ్యుకేషన్), సీఆఎంసీ ఇండోర్ స్టేడియం సౌజన్యంతో నిర్వహించనున్న టోర్నీ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని భానుమూర్తి రాజు పిలుపునిచ్చారు.

**ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు**

**కన్వీనర్ శివ సత్యనారాయణరెడ్డి**

67వ ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో జరగనున్న అండర్-19 జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడామైదానంలో 12వ తేదీ మంగళవారం సా. 4 గంటలకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు టోర్నమెంటు కన్వీనర్, డీఈఈవో సి.శివ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ వేడుకలకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. టోర్నీ నిర్వహణకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందని.. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు శివ సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమావేశంలో ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి కేవీ రాధాకృష్ణ, టోర్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.రవికాంత, పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వెంకటేశ్వర్లు, టెక్నికల్ మేనేజర్ జిలానీ తదితరులు హాజరయ్యారు.

# పదవికి, పార్టీకీ ఆర్కే రాజీనామా



(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆర్కే మాట్లాడుతూ రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిపించిన మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీకీ, పదవికి రాజీనామా చేసినట్లు తెలిపిన ఆర్కే రాజీనామాను ఆమోదించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. 1995 నుండి కాంగ్రెస్ పార్టీలో పని 2004 లో సత్తెనపల్లి, 2009లో పెదకూరపాడు సీటు అశించి భంగపడిన విషయం తెలిసిందే అన్నారు. చాలా బాధగా ఉన్న వ్యక్తిగత కారణాల వలన రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

**ఎమ్మెల్యే ఆర్కే దూరంగా పెట్టారు: మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల**

ఎమ్మెల్యే ఆర్కే రాజీనామాపై మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల స్పందించారు. సోమవారం అమె నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆర్కే, పదవికి, పార్టీకి రాజీనామా వ్యక్తిగతం అన్నారు. ఆర్కే ఇలా చేయటం పార్టీకి నష్టం అని అభిప్రాయపడ్డారు. సీఎంకు సన్నిహితుడు అనే ప్రచారం ఉంది. సీఎం తో కూర్చొని మాట్లాడుకుంటే భాగుండేది అన్నారు. 2019 ఎన్నికలలో ఆర్కే గెలుపుకు కృషి చేశాను. నా వలనే మెజార్టీ పెరిగింది అన్నారు. గెలిచాక ఒక నెల మాత్రమే సఖ్యత గా ఉన్నారు. కార్యక్రమాల కు దూరం పెట్టారు. పార్టీ పరువు తియకుడదనే మౌనంగా ఉన్నా. బహిర్గతం చేయలేదన్నారు. ఆర్కే వైఖరిని వైసీపీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్ళాను. మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో ఉన్నా. కాంగ్రెస్ పార్టీ నుండి 2000 సంవత్సరంలో మంగళగిరి మున్సిపల్ చైర్మన్ గా, 2009లో మంగళగిరి ఎమ్మెల్యే గా పని చేశారు. టిటిడి బోర్డు మెంబర్ గా పని చేశాను. బీసీ కేటగిరిలో నేను అర్హురాలిని అన్నారు. అధిష్టానం నిర్ణయం మేరకు నా భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు.

**అధిష్టానం నిర్ణయామే శిరోధార్యం**

**ఎంటిఎంసి వైసీపీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి**

ఎంటిఎంసి వైసీపీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వ్యక్తిగతంగా రాజీనామా చేశారు. స్పష్టత రావాల్సిఉంది. గ్రూపులు అనేది మంగళగిరి నియోజకవర్గంలో లేవు. ఎంటిఎంసి కార్యాలయం ప్రారంభోత్సవం కు అందరికి సమాచారం ఇచ్చాము. అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటామని వేమారెడ్డి తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉంది. అధిష్టానం నుండి దశ దిశ నిర్దేశం రావాల్సిఉందన్నారు.

**ఆర్కే వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేశారు**

**ఎంపీ ఆయోధ్య రామిరెడ్డి**

రాజ్యసభ సభ్యులు ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ ఆర్కే వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేసినట్లు తెలిపారు. రాజకీయ సమీకరణాల వల్లే ఆర్కేకు మంత్రి పదవి ఇవ్వలేక పోయారు. సీఎం జగన్ కు ఆర్కే అత్యంత సన్నిహితుడు. మంగళగిరి సీటును బీసీలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు.

# ఆందోళన చెందొద్దు

పంట నష్టం అంచనాలను తయారు చేస్తాం

ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మిచాంగ్ తుఫాన్ వలన దెబ్బతిన్న వరి పంట నష్టం అంచనాలను తయారు చేసేందుకు అధికారులు ఎన్యుమరేషన్ చేపట్టి పంట నష్టం అంచనాలను తయారు చేస్తారని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, ముడా విసి రాజ్యలక్ష్మి, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణి లతో కలిసి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా విని సంబంధిత అధికారులను పిలిపించి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ జిల్లాలో తుఫాను వలన వరి పంట నీట మునిగిన విషయం తెలుసని ఈ సోమవారం సాయంత్రం నుండి వ్యవసాయ అధికారులు ఎన్యుమరేషన్ చేపట్టి పంట నష్టం అంచనాలను తయారు చేస్తారన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని చెప్పారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎంతో శ్రమకోర్చి వ్యయప్రయాసలతో జిల్లా కేంద్రానికి వస్తున్నారని స్పందన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో సానుకూలంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వి. జ్యోతి బసు, డీఈవో తహేరా సుల్తానా, డిఎం హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయ్ కుమారి, దేవాదాయ శాఖ ఏసికే.శాంతి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, సర్వ శిక్ష ఏపీసీ శ్రీరాములు నాయక్, మునిసిపల్ కమిషనర్ చంద్రయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 'ప్లాటినమ్ ఎవారా'తో మీ అలంకరణ పరిపూర్ణం

**విజయవాడ, డిసెంబర్ 10, మేజర్ న్యూస్ :** ఇయర్ ఎండింగ్ అనగానే ఒక్కొక్కరు ఒక్కో రకంగా ఎంజాయ్ చేసేందుకు సిద్ధపడుతూ ఉంటారు. కుటుంబ సభ్యులతోనూ స్నేహితులతోనూ ఆనందంగా గడిపేందుకు పార్టీలు చేసుకుంటారు. ఒక పక్క క్రిస్మస్, ఇంకో పక్క న్యూ ఇయర్ ఈ వేడుకలకు వేదిక్షగా నిలుస్తాయి. మధ్యాహ్న భోజనాలు, స్నేహితులతో విందులు, వివాహాలు, క్రిస్మస్, న్యూ ఇయర్ లతో హడావుడిగా ఉంటుంది. ఇటువంటి సందర్భాలు కావాల్సిన వారితో ఉండే సమయాలు. ఎలివేట్ కావడానికి సరైన సమయం. ప్రతి సందర్భానికి సరైన దుస్తులను ఎలా అయితే ఎంచుకుంటామో.. సరైన ఆభరణాలను ఎంచుకోవడం కూడా అవసరం. ఇది రూపాన్ని మరింత ఆకర్షణీయంగా మలుస్తుంది. అందుకు 'ప్లాటినం ఎవారా' ఎంతగానో యూజ్ అవుతుంది. ఈ సీజన్లో ప్రత్యేకమైన ప్లాటినం ఆభరణాలు మీ స్టైల్ ను మరింత మెరుగు పర్చున్నాయి. నక్షత్రాల నుంచి పుట్టిన ప్లాటినం అరుదైన లోహాలలో ఒకటి. ఇది విలువైన లోహం కూడా. వీటిని అలంకరించుకునే మహిళలను ప్రత్యేకంగా ఉంచుతుంది. ప్లాటినం ఇతర లోహాల వలే కాకుండా.. దాని రూపాన్ని తెల్లటి మెరుపును కోల్పోదు. స్త్రీలకు'ఎవారా' స్ఫూర్తివంతంగా ఉంటుంది. ప్లాటినం



అంతర్గత, అరుదైన లోహం. ఈ తరం మహిళలకు ఎంతో హుందాగా ఉండే ఉంటుంది. 95 శాతం స్వచ్ఛతతో కూడినది. ప్లాటినం ఎవారా కొత్త సేకరణలో ఆకర్షణీయమైన నెక్లెస్లు, ఆకట్టుకునే మణికట్టు నుంచి క్లిష్టమైన చెవిపోగులు, సొగసైన రింగ్ల వరకు అనేక రకాల డిజైన్లు ఉన్నాయి. ప్రత్యేకమైన డైమండ్ ముక్కలతో కలిపి సృష్టించడంతో ఏ దుస్తులకైనా అందాన్ని ఇస్తుంది.మెరిసే వజ్రాలు పొదిగిన డాంగ్లింగ్ ప్లాటినం బార్లు, సున్నితమైన డ్యూయల్ టోన్డ్ స్పోక్సను కలిగి ఉన్న పూల మోటిఫ్ చెవిపోగులు కలవు. సంక్లిష్టంగా డిజైన్ చేసిన స్టడ్లు, ప్లాటినం చెవిపోగులు ఏ సంధర్భానికి అయినా అందంగానే ఉంటాయి. వీటిని వివిధ రకాలుగా అలంకరించుకోవచ్చు. కాక్టెయిల్ పార్టీ లేదా వివాహ వేడుకలో వాడవచ్చు. మ్యాచింగ్ నెక్వేర్, రిస్ట్వేర్తో వాడవచ్చు.మిక్సింగ్, మ్యాచింగ్ అనేది ప్లాటినం బ్రాస్లెట్లను స్టైల్ గా వాడటానికి ఉపయోగించవచ్చు. సొగసైన లుక్ కోసం ప్లాటినం బ్రాస్లెట్ సెట్న ధరించండి. లేయర్డ్ లుక్ కోసం విభిన్న పరిమాణాలు, ఆకారాలు, మోటిఫ్లు, టోన్ల బ్రాస్లెట్లను ఎంచుకోండి. ఈ బ్రాస్లెట్లు వర్క్ వేర్తో వీటిని ఆఫీసు, క్రిస్మస్ పార్టీలు, కుటుంబ విందులు, పాటు పార్టీవేర్ రెండింటికీ ఉపయోగించవచ్చు. గెటుగెదర్ కోసం వాడవచ్చు.

## ఉల్లిగడ్డకు ఆలుగడ్డకు తేడా తెలియని సీఎం పాలనలో రాష్ట్రం ఉండటం దౌర్భాగ్యం



**కంచికచర్ల డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** ఉల్లిగడ్డకు ఆలుగడ్డకు తేడా తెలియని ముఖ్యమంత్రి పాలనలో ఈ రాష్ట్రం ఉండటం దౌర్భాగ్యకరమని జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. సోమవారం మండలంలోని చెవిటికల్లు,గని ఆత్కూరు గ్రామంలో తుఫాను వలన పూర్తిగా పాడైపోయిన వరి, మిర్చి పంట పొలాలను పరిశీలించారు.విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, ఎన్టీఆర్ జిల్లా తెదేపా రైతు అధ్యక్షులు చెరుకూరు రాజేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి తో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలనవై నాట్ వైను మైను సాండ్ అంటూ దోచుకుని దాచుకుంటున్నారని విమర్శించారు. వేలాది ఎకరాలలో పంట నష్ట పోయి రైతు అల్లాడుతుంటే ఏమి పట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గని ఆత్కూరు గ్రామంలో వందలాది ఎకరాలు పంట నేల వాలిందన్నారు. మండలంలో 2,160 ఎకరాలు వరి పూర్తిగా చేతికి రాని పరిస్థితి దాపురించిందన్నారు. 7500 ఎకరాల్లో పత్తి పూర్తిగా దెబ్బ తిన్నదని మిర్చి పొలాలకు పెట్టిన పెట్టుబడులు మొత్తం నేలపాలు అయిందన్నారు.తుఫాను రైతన్న జీవితాలలో చీకటిని నింపిందన్నారు. రైతన్న కంట కన్నీరే మిగిలిం దని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క వరి గింజ అయినా రైతన్న చేతికి వస్తుందన్న నమ్మకం లేదన్నారు. పాలకులు, అధికారులు పొలాల్లోకి రావాలి తక్షణమే పంట నష్ట పరిహారాలను అంచనాలను వేసి ప్రభుత్వానికి అందజేసి రోజులలోనే రైతుకు పంట నష్టపరిహారాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, మాగంటి నరసింహారావు, రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలంతా శాంతియుతంగా ఉండాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రజలంతా శాంతియుతంగా ప్రేమ కలిగి ఉండాలని అవనిగడ్డ డిఎస్పీ మురళధర్ అన్నారు. సోమవారం మండలిపురంలోని సర్వ కృపా ప్రార్ధనా మందిరంలో సాలెం పాస్టర్ పెలోషిప్ అధ్యక్షులు విలియమ్ కేరీ ఆద్వర్యంలో సెమి క్రిస్మస్ సర్వ కృపా ప్రార్ధనా మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిఎస్పీ మురలీధర్ పాల్గొని క్రీస్తు చూపిన మార్గానే ప్రతి ఒక్కరూ ఎంచుకోవాలని, శాంతియుతంగా సాటి వారితో ప్రేమగా మెలగాలని డిఎస్పీ అన్నారు. వాఖ్యోపదేశకులు మోజేష్ పాల్, మనోహర్ పాల్లు వాక్యం అందించగా క్రిస్మస్ వేడుకలకు వచ్చిన నాగాయలంక మండల పెలోషిప్ అధ్యక్షులు కిరణ్ బాబు, జీవనప్రసాద్, యేసోబు, ప్రభాకర్, ఏసుబాబు లతో పాటు పలువురు విశ్వాసులు పాల్గోనగా, 50 మంది పాస్టర్లకు నూతన వస్త్రాలను అందచేశారు.

## గిడుగు రుద్ర రాజుకు సత్కారం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు పీసీసీ బాధ్యతలను చేపట్టి ఒక సం. అయిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందలను ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్స్ పార్టీ తరుపున తెలియజేశారని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ,ఏపీ పీసీసీ చీఫ్గా బాధ్యతలను చేపట్టి సం:అయిన సందర్భంగా ఈ రోజు అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ని కలసి అభినందలు తెలియచేసారు. గతంలోఏఐసీసీకార్యదర్శిగా, ఒడిశా కాంగ్రెస్ సహాయ ఇన్చార్జ్గా బాధ్యతలు నిర్వహించారు.గతంలో ఎమ్మెల్సీగా,, రాష్ట్ర పిసిసి మెడికల్ సర్వీసెస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేసారని అన్నారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి అత్యంత సన్నిహితంగా ఉండేవారు. పార్టీ కోసం చురుగ్గా పనిచేసేవారని అన్నారు.ఈ 12 నెలల నుండి రాష్ట్రము లో పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తున్నారని,అలాగే.రాష్ట్రము లో వున్న పార్టీ ఆస్తులను కాపాడెనందుకు వారు చేస్తున్న కృషికి మరువలేమని అన్నారు.రాష్ట్రము లో వున్న పార్టీ కార్యాలయాలను సుందరీకరణ చేసినందుకు సిద్ధంగా వున్నారని,వారు తీసుకున్నఈ నిర్ణయానికి మన మందరం కూడా వారికీ అండగా నిలవాలని బొర్రా కిరణ్ అన్నారు.రుద్రరాజు హయం లో పార్టీ అభివృద్ధి చెంది రానున్న 2024 ఎన్నికల లో పార్టీ ని విజయపదం లోకి తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.అలాగే రుద్రరాజుతో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా బాధ్యతలను చేపట్టి ఒక సం: అయిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు షేక్ మస్తాన్ వలి,శ్రీమతి సుంకర పద్మశ్రీ,శ్రీ జంగా గౌతమ్,శ్రీ రాకేశ్రెడ్డి గార్లకు ఈ సందర్భంగా అభినందనలను తెలియచేసారు.ఈ కార్యక్రమం లో పీసీసీ ప్రధాన కార్యదరిశి పోతురాజు ఏసుదాస్,మాజీ పంచాయతీ మెంబెర్ చెరుకు ఆనందరావు, నాయకుల వున్నారు.

## నష్టపోయిన రైతులకు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగానికి రుణమాఫీ ని చేసి కొత్త రుణాలను అందజేయాలని జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బందరు మండలంలో పర్యటించిన బండి రామకృష్ణ సోమవారం మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలో వరి పంటలు పూర్తిగా నీట మునిగాయన్నారు. ఆరుగాలం కష్టపడిన రైతుకు కన్నీళ్లే మిగులుతున్నాయని పంట చేతికి వచ్చే సమయానికి తుఫానులు సంభవిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నాయని అన్నారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన రైతుల రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు అందించి ఆదుకోవాలని అలాగే తుఫాను ప్రభావం కారణం చేత ఉపాధి కోల్పోయిన మత్స్యకారుల రోజు కూలీ కుటుంబాలకు ప్రభుత్వం జీవనభృతి అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వంపు గడవలచౌదరి, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, రాష్ట్ర మత్స్యకార నాయకులు మోకా రవి, జనసేన పార్టీ డివిజన్ ఇన్చార్జిలు సిహెచ్ కొండ మేస్త్రి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



## పీఏసీఎస్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళు పంపిణీ

**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** రెడ్డిగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో అర్హులైన 206 మందికి కళ్ళజోడులను సోమవారం రెడ్డిగూడెం జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నాడు లేని విధంగా రెడ్డిగూడెం పీఏసీఎస్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సొసైటిఅధ్యక్షులు శ్రీనివాసరెడ్డిని విజయభాస్కరరెడ్డి ప్రత్యేక అభినందించారు. పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెడ్డిగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతులకు అవసరమైన రుణాలను అందించడంతోపాటు, ధాన్యం కొనుగోలు ద్వారా వర్షానికి తడిచిన ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉన్నప్పటికి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రెడ్డిగూడెం సొసైటి ద్వారా మన సేవా కార్యక్రమాల నిర్వహించాలనే లక్ష్యంతో సుమారు 400 మందికి ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించి అవసరమైన 206 మందికి కళ్ళజోడులను ఉచితంగా అందించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్డిగూడెం పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి 13న వాకిన్ ఇంటర్వ్యూలు

**ఎన్టీఆర్ జిల్లా, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** విజయవాడలోని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి వాకిన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కంచర్ల సుధాకర్ తెలిపారు. ఈ మేరకు సోమవారమిక్కడ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వాకిన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు https://www.smcvja.in వెబ్సైట్ను సందర్శించాలని సూచించారు. సీనియర్ రెసిడెంట్ల నియామకంతో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వైద్య సేవల విస్తరణ జరగనుందని పేర్కొన్నారు. రోగులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నట్లు ప్రిన్సిపల్ సుధాకర్ అన్నారు.

## శివాలయంలో అన్నదాన కార్యక్రమం

**కంచికచర్ల డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** స్థానిక శివాలయంలో మాస శివరాత్రి ఆఖరి సోమవారం సందర్భం గా భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్తీకమాసం సోమవారం ప్రత్యేక విశిష్టతను సంతరించుకుంది. దీనిలో భా గంగా ఆఖరి సోమవారం కావడంతో శివాలయం భక్తులతో పోటెత్తింది తెల్ల వారుజామునండి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి బి ల్వార్చన ఏకాదశి రుద్రాభిషేకములు పంచామృతాభిషేకము నిర్వహించారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో తెల్లవారుజామున దీపారాధన నిర్వహించారు మధ్యాహ్నం భారీ అన్నదానం కార్యక్రమం జరిగింది.

## భక్తులతో కిటకిటలాడిన మద్దులమ్మ తల్లి గుడి



**కంచికచర్ల డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామ సమీపంలోని అడవిలో స్వయంభుగా వెలసి ఉన్న శ్రీ మద్దులమ్మ తల్లి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు ప్రభలు, ట్రాక్టర్లు ఇతర వాహనాలపై అమ్మవారి దేవాలయానికి తరలి వచ్చారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నివేదించారు. నిన్న ఆదివారం సందర్భంగా నేడు సోమవారం సందర్భంగా వందలాది మంది భక్తులు అమ్మవారిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు అమ్మవారి ఆలయ సమీపంలో ఉన్న మద్దులమ్మ తల్లి లోయలో ఉన్న అందమైన జలపాతాన్ని తిలకించి పులకితులయ్యారు. శ్రీ మద్దులమ్మ తల్లి దేవాలయం కు ఇటీ వల విజయ వాడ పరిసర ప్రాం తాల నుండే కాకుండా కంచి కచర్ల పరిసర మండలాల నుం డి కూడా వందలాదిగా భక్తులు అమ్మవారిని సందర్శించుకునేందుకు వందలాదిగా తరలిరావటం ప్రత్యేకతను సంతరించుకుంది.

**CHANGE OF NAME**

I, PATTAN IMRAN KHAN s/o Pattan Khasim R/o 10-51, Challavaripalem Guntur-522005, here by change my name to PATHAN IMRAN KHAN s/o Pattan Khasim, here after I will be known as PATHAN IMRAN KHAN to all purpose.

# రైతుల కష్టాన్ని పట్టించుకోని కొడాలి నాని ఎమ్మెల్యేగా అనర్హుడు

**పార్టీ పంట నష్ట అంచనా కమిటీ సభ్యులతో కలిసి గుడ్లవల్లేరులో పర్యటించిన వెనిగండ్ల**

**కష్టాల్లోని రైతుల పరిస్థితి చూసేందుకు కనీసం వాలంటరీ కూడా రాలేదు, ఇదేనా రైతు ప్రభుత్వమంటూ ప్రశ్న**

**డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతోనే రైతులు నిండా మునిగారంటూ ఆగ్రహం**



**గుడివాడ, మేజర్ న్యూస్:** రైతుల కష్టాన్ని పట్టించుకోని కొడాలి నాని ఎమ్మెల్యేగా అనర్హుడని టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. టీడీపీ పంట నష్ట అంచనా కమిటీ సభ్యులు కరుణకుమార్, హరిబాబులతో కలిసి వెనిగండ్ల రాము గుడ్లవల్లేరు మండలంలో సోమవారం పర్యటించారు. ముంపుకు గురైన పొలాలలో దిగి తడిసిన పనలను, వాలిపోయిన వరి కంకులు, రోడ్లపై రైతులు ఆరబెట్టుకున్న వరి పనలను పరిశీలన చేశారు. మొలకలు వచ్చి, తడిచి ఉన్న వరి పనలను రైతులు టిడిపి నేతలకు చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేసారు. అన్నపూర్ణ అయిన ఏపిలో రైతులు కన్నీరు కారుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. వర్షాలు తగ్గి వారం దాటినా నేటికీ నీటిలోనే పంట పొలాలు ఉన్నాయన్నారు. రైతుల పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతోనే రైతులు నిండా మునిగారన్నారు. ఏ స్థితిలో ఉన్న షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మినుములు అందుబాటులో లేకపోవడంతో అదును దాటుతుందనే ఆందోళనలో రైతులు ఉన్నారని చెప్పారు. గుడివాడ నియోజకవర్గంలో రైతులు ఇంత కష్టంలో ఉంటే ఎమ్మెల్యే, అధికారులు ఏమయ్యారని టీడీపీ పంటనష్ట అంచనా కమిటీ సభ్యులు ప్రశ్నించారు. కష్టాల్లో ఉన్న రైతుల పరిస్థితి చూసేందుకు కనీసం వాలంటరీ కూడా రాలేదని, ఇదేనా రైతు ప్రభుత్వమంటే అని ఆగ్రహించారు. చేతకాకపోతే వైసిపి ప్రభుత్వం దిగిపోవాలన్నారు. గతంలో ఇదే పరిస్థితి వస్తే చంద్రబాబు తక్షణ చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. పంట నష్టం అంచనా కమిటీ సభ్యులతో కలిసి వెనిగండ్ల రాము డోకిపర్రు, పెంజంద్ర, పోలిమెట్ల గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ స్థాయి కార్యదర్శి అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు తెల్లాకుల నాగలక్ష్మి, డోకిపర్రు గ్రామ టిడిపి అధ్యక్షులు వీరమాచినేని శివప్రసాద్, వి. మురళి, నాగరాజు, మహబూబ్ బేగ్, చోరగుడి కోటేశ్వరావు, మజీద్, చలసాని శ్రీధర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దశాబ్దాల నాటి లంక భూముల సమస్యలకు పరిష్కారం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని 19 సొసైటీలలోని 793.27 ఎకరాల విస్తీర్ణంలో లంక భూములకు సంబంధించి 1209 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేసినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో తహశీల్దార్ కార్యాలయం పక్కన సోమవారం జరిగిన భారీ బహిరంగ సభలో లంక భూముల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, విజయవాడ సబ్ కలెక్టర్ అతిథిసింగ్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూఇబ్రహీంపట్నంలో 6 సొసైటీలలో 254.88 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూమిని 475 మందికి, జూపూడిలో 3 సొసైటీలలో 219.97 ఎకరాల భూమిని 229 మందికి, త్రిలోచనపురంలో 4 సొసైటీలలో 62.36 ఎకరాల భూమిని 138 మందికి, మూలపాడులో 4 సొసైటీలలో 150.13 ఎకరాల భూమిని 246 మందికి, కొటికలపూడిలో 2 సొసైటీలలో 105.93 ఎకరాల భూమిని 121 మంది లబ్ధిదారులకు పట్టాలను అందజేశారుఏడాదికి మూడు పంటలు పండే ఈ భూములు ఎంతో విలువైనవన్నారు. అయితే వాటికి కాగితాలు, పాస్ బుక్‌లు లేకపోవడంతో రైతులు చాలా కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. వ్యవసాయ రుణాలు, రైతులకు అందే ఇతర ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు లభించేవి కావన్నారు. తమ సమస్యను పరిష్కరించాలని రైతులు దశాబ్దాల నుంచి ప్రజాప్రతినిధులను, అధికారులను కలుస్తూనే ఉన్నా ప్రయోజనం శూన్యమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం జగనన్న నాయకత్వంలో లంక భూములను సాగు చేస్తున్న రైతుల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వీటికి హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చేందుకు వీలుగా లంక భూముల అసైన్డ్ నిబంధనలు సవరించిందన్నారు. నదుల పరీవాహక ప్రాంతాల్లో లంక భూములను సాగు చేసుకుంటున్న రైతుల కష్టాలకు పరిష్కారం చూపి, దశాబ్దాల కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలోని లంక భూములన్నీ 'సి' క్లాస్ లంక భూముల కిందకు వస్తాయన్నారు. ఇప్పుడు 'సి' కేటగిరీ కిందకు వచ్చే లంక భూముల సాగుదారులకు కూడా ప్రభుత్వం కౌలు పట్టా జారీకి వెసులుబాటు కల్పించిందన్నారు. దీనివల్ల వ్యవసాయ రుణాలు, రైతులకు అందే ఇతర ప్రభుత్వ పథకాలన్నీ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఉపాధ్యాయులు నిరంతరం నైపుణ్యాలను పెంపొందించాలి

**గన్నవరం, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ :** ప్రత్యేక ఉపాధ్యాయులు నిరంతరం నైపుణ్యాలను పెంపొందించాలని గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు అన్నారు. గన్నవరం లో భారతీయ పునరావాస మండలి( ఆర్.సి.ఐ) వారి అనుమతితో హెల్పింగ్ హాండ్స్ డి.ఈ.డీ స్పెషల్ ఎడ్యుకేషన్ కాలేజీ ఆధ్వర్యంలో డిసెంబర్ 8, 9,10 వ తేదీలలో వర్క్ అండ్ ఎంప్లాయ్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబుల్డ్ అనే అంశంపై రాష్ట్రస్థాయి సి ఆర్ ఈ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. తల్లిదండ్రు లపై ఆధారపడకుండా వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళ నిలబడాలంటే నిపుణత అనేది చాలా అవసరం. అందువలన ఈ అంశంలో ప్రత్యేక ఉపాధ్యాయులకు ఈ మూడు రోజులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగార్జున యూనివర్సిటీ సోషల్ వర్క్ అండ్ సోషియాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రత్యేక ఉపాధ్యాయుడు నిరంతరం వారి నాలెడ్జ్ ను అప్ గ్రేట్ చేసుకోవలసి ఉంటుందని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యతా యతమైనదని అందులోనూ ప్రత్యేక ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది ఎంతో బాధ్యతతో కూడినదని, ఉపాధ్యాయులకు ఎంతో ఓర్పు సహనం ఉంటుందని దివ్యాంగులైన పిల్లలలో నిక్షిప్తంగా ఉన్న నైపుణ్యాలను వెలికి తీసే సామర్థ్యం ఈ ఉపాధ్యాయులకే ఉంటుందని కోరుకుంటూ ప్రత్యేక ఉపాధ్యాయులందరిని అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన డిపిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల బాలలకు బోధన చెయ్యడమంటే ఎంతో అదృష్టంగా భావించాలని ప్రత్యేక ఉపాధ్యాయులను, ప్రత్యేక పాఠశాలలలోనూ విద్యాశాఖలోని భవిత కేంద్రాలలోను, హై స్కూల్‌లోని స్పెషల్ స్కూల్ అసిస్టెంట్లను గమనించడం జరిగిందని అక్కడ వారి బోధనను చూసి చాలా ఆనందానికి ఆశ్చర్యానికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక విద్యలో డిఎడ్, బిఎడ్ చదివిన వారికి ప్రభుత్వం ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు మంజూర కొరకు ప్రాతినిధ్యం వహిస్తానని డాక్టర్ శ్రీను పేర్కొన్నారు. ఈ సమాజానికి అత్యుత్తమమైన సేవల అందిస్తున్న హెల్పింగ్ హాండ్స్ డీ.ఈ.డీ.స్పెషల్ ఎడ్యుకేషన్ కాలేజ్ చైర్మెన్ సంకాబత్తుల వెంకట్ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్‌ను ప్రొఫెసర్ వంకయాలపాటి వెంకటేశ్వర్లు, డి.పి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.యస్ ఆర్ అభినందించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులకు సర్టిఫికేట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్.టి ఆర్ జిల్లా సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలిటీ ఆఫీసర్ సదారత్ బేగ్, ఉంగుటూరు మండలం మాజీ వైస్ యం.పి.పీ ఆర్నేపల్లి సింహాచలం, ఐకాన్ ఎడ్యుకేషన్ అకాడమీ డైరెక్టర్ వీరబత్తిన ఆమల్ దాస్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.






## రైతు శ్రేయస్సు ప్రధాన ధ్యేయం

**కంచికచర్ల డిసెంబర్ 11 మేజర్ న్యూస్ :** సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ రైతు శ్రేయస్సు ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు సోమవారం గ్రామంలో పీ.ఏ.సి.యస్. గోడౌన్ ను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి తో కలిసి శాసనసభ్యులు ప్రారంభించారు రూ.25 లక్షల అంచనా వ్యయంతో గోడౌన్ నిర్మాణం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కృతనిశ్చయంతో పాలన సాగిస్తున్నారని తెలిపారు. రైతులకు సేవలందించే సహకార సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనం విక్రయం నుంచి పంటల కొనుగోలు వరకు ఆర్‌బికేల ద్వారా రైతులను ఆదుకోవ డం జరుగుతుందన్నారు. రైతుల ఆర్థిక స్వాలంబన కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటను నిలువ చేసుకోవడానికి నిర్మించిన గోదామును ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రస్తుత సర్కారు రైతుల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. అనంతరం కేడీసీసీబీ చైర్మన్ తాతినేని పద్మావతిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎకరాకు 6,800 నష్టపరిహారం



**మొవ్వ మేజర్ న్యూస్:** మిచాంగు తుఫాను కారణంగా వరి పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 6800 నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం అందించనుందని తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన మొవ్వలో వీఆర్వోలు, సచివాలయ వ్యవసాయ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మిచాంగు తుఫాను కారణంగా వరి పంట నష్టపోయిన రైతాంగానికి ఊరట కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించిందని ఎకరానికి 6800, హెక్టార్గుకు 17,000 రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం అందించనుందన్నారు. వీఆర్వోలు, వ్యవసాయ సహాయకులు క్షేత్రస్థాయిలో వరి పంట నష్టం అంచనా వేయాలని, వరి పంట నష్టం అంచనాలో పాలదర్శంగా వ్యవహరించాలని తహసిల్దార్ సూచించారు. ఈ సమావేశంలో ఏవో కే శివప్రసాద్ పలువురు విఆర్వోలు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద సేవా సమితి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభించారు. సోమవారం 5వ వార్డులో గల సైబర్ జోన్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ లో ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరాన్ని దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, గురుముచ్చు ఉమా లు ప్రారంభించారు. స్వామి వివేకానంద సేవా సమితి సంస్థ ప్రతినిధి అనీల్ మాట్లాడుతూ 45 రోజుల పాటు కంప్యూటర్‌పై శిక్షణ ఇచ్చి, ప్రతిభ గల వారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామన్నారు. నేడు కంప్యూటర్ ఎంతో ఉపయోగం ఉందని, ప్రతి ఒక్కరూ ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, సైబర్ జోన్ సంస్థ ప్రతినిధి బీసాబత్తినకృష్ణ లీలా, వివేకానంద స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలో తుఫాను వలన నష్టపోయిన పంట పొలాలను సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. మండలంలోని ఈమని చుక్కపల్లి వారి పాలెం పెదపాలెం పేరుగలపూడి శృంగార పురం రేవేంద్రపాడు తదితర గ్రామాల్లో పర్యటించి రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు నేలమట్టం అవడంతో వేలాది రూపాయలు నష్టపోయామని తెలుగుదేశం పార్టీ నాయకులు వద్ద పంట నష్టపోయిన రైతులు బోరున విలపిస్తున్నారు .తదుపరి పరిశీలనకు వచ్చిన తెలుగుదేశం నాయకులు నీట మునిగిన పైరును పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు జనసేన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసి పొలాలను సందర్శించి రైతుల ను వివరాలు అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. పంట నష్టం అంచనావేసి జాతీయ పార్టీ అధ్యక్షులకు తెలియజేయడం కోసం గ్రామాలకు తరలి రావడం జరిగిందన్నారు .ఈమని గ్రామంలో సుమారు 5,600 ఎకరా ల్లో పంటలను రైతులు సాగు చేస్తున్నారని అందులో 200 ఎకరాల్లో. మినుము సాగు చేయడం జరుగు తుందన్నారు. మిగిలిన ఎకరాల్లో వరి పంటను సాగు చేయడం జరిగిందన్నారు .తుఫాను వలన అధిక శాతం నీటిపాలు అయిందని ,దీనికి ప్రభుత్వం చేతకాని తనం వల్లనే. జరిగిందని పోతి నేని శ్రీనివాస్ రావు అన్నారు. తుఫాను వస్తుందని తెలిసి కూడా రైతులకు ఎటువంటి హెచ్చరికలు, తెలియజేయలేదని అన్నారు .గతంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు హయాంలో హుదూద్ తుఫాన్ ఏర్పడినప్పుడు ముందుగా ఒక జీవో జారీ చేశారని పంట నష్టం కింద ఎకరానికి 30,000 వేలరూపాయలు ఇవ్వ డం జరిగిందన్నారు. నేటి వైసిపి ప్రభుత్వం 30,000 వేల రూపాయలు నుండి 20 వేల రూపాయలకు తగ్గించా రని విమర్శించారు. పంట నష్టపరిహారం ఇ ప్పటి వరకు ఎవరికీ ఇచ్చిన దాఖలా లేవని పోతినేని శ్రీనివాసరావు అన్నారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీని వాసరావు మాట్లాడుతూ తుపానుతోపాటు వైసీపీ ప్రభుత్వం వల్ల కూడా నష్టం జరిగిందన్నారు .గత నాలుగు సంవత్సరాలుగా కాలువలకు ఎటువంటి మరమ్మత్తులు చేయలేదని పంట పొలాలకు నీరు చేరడం కష్టతరంగా మారిందన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి ప్రత్యమ్నయంగా బోర్లను ఆశ్రయించి పండించడం జరిగిందని, తుఫాను వలన పంట నష్టపో.వడంతో రైతులు దిగాలు చెందుతున్నారు తుఫాను వలన ప్రతి రైతు 60,000. వేల రూపాయల నుండి. లక్ష రూపాయల వరకునష్టపోయారని కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరముగా మారిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని నష్టపరిహారాన్ని తక్షణమే అందించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు. ముమ్మడి సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని. శ్రీ అనిత నియోజకవర్గం రైతు నాయకులు వాసిరెడ్డి శ్రీనివాసరావు, గూడూరు వెంకటరావు , మండల రైతు అధ్యక్షులు నందిపాటి జోగా. రావు , పుతుంబాక సాయి కృష్ణ ,కాబోతు దేవదాస్ ,ఎం .అశోక్, కె .కృష్ణ జి .ఆదినారాయణ, వి. సాంబశివరావు, ఇజ్జ గాని శంకర్, యే మినేని కోటేశ్వరావు, దుర్గాప్రసాద్ గోపిశెట్టి బుజ్జి ,ఎస్. నరసింహారావు, జి. శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టిట్కో గృహాలకు మంచినీరు విద్యుత్ అందించాలి: సిపిఐ



మేజర్ న్యూస్ (పొన్నూరు టౌన్ )టిట్కో గృహాలలోమంచినీరు, విద్యుత్ సౌకర్యం పూర్తిగా కల్పించాలని సిపిఐ అధ్యక్షుడు ఆరేటి రామారావు టిట్కో గృహ యజమానులతో కలిసి సోమవారం మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ కు వినతిపత్రం అందించారు. ఉదయం ఇస్తున్న మంచినీరు 3వ ఫ్లోర్ వరకు అందటం లేదని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యుత్ సౌకర్యం లేదని తెలిపారు. సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు. సిపిఎంఎల్ గోగినేని పరుశురామయ్య పాల్గొన్నారు.

# స్పందనకు 4 అర్జీలు: తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్

పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో నాలుగు అర్జీలు అందినట్లు తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ మీడియాకు తెలిపారు. 1-బి అడంగల్ 2, హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ 1, పట్టాదారు పాస్ పుస్తకం 1 మొత్తం 4 అర్జీలు అందినట్లు తెలిపారు. సంబంధిత అధికారులకు పంపి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. స్పందనలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంట పొలాలు పరిశీలించిన బొద్దులూరి



పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : మండలం నండూరు గ్రామంలో మిచాంగ్ తుఫాను వలన నీట మునిగిన వరి పంట పొలాలను సోమవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బొద్దులూరి రంగారావు పరిశీలించారు. నష్టం వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులు అధైర్య పడవద్దని అన్నారు. ఆయన వెంట గ్రామంలోని రైతులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్ 26వ లలితకళా ఉత్సవం

గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: శ్రీ వెంక టేశ్వర బాల కుటీర్ 26వ లలితకళా సంగీతోత్సవ ప్రారంభసభ ప్రారంభమైనది. సభ రావెల సాంబశివరావు అధ్యక్షతన స్వర్గీయ ప్రభావతి చిత్రప టానికి పుష్పమాలాలంకరణతోను, జ్యోతి ప్రజ్వల నతోను ప్రారంభమైనది. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమతి ఎమ్. కృష్ణకుమారి లలితకళల గొప్పతనా న్ని తమ ఉపన్యాసంలో చక్కని కథలతో వివరిం చారు. కుటీర్ సరస్వతులు అనేకమంది లలితకళా ఉత్సవ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా విచ్చేశారు. గుంటూరు ఎం.ఎన్.ఆర్ .ఫంక్షన్ హాల్ లో లలి తకళా పురస్కార ప్రధానోత్సవసభ ఘనంగా జరి గింది. ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విశ్రాంత ఉపకులపతి ప్రొ.వి. బాల మోహన్ దాస్ విచ్చేశారు. మంగాదేవి బాల సాహిత్య పురస్కారాన్ని మంచి పుస్తకం తరపున కె. సురేష్, శ్రీమతి పి. భాగ్యలక్ష్మిలకు రూ.25 వేల నగదు, జ్ఞాపికను ఆత్మీయ పురస్కారాన్ని డా.సివిఏ. ప్రసాద్, పి.బాల మోహన్ దాస్ అందించారు. ఈ



ఉత్సవం ద్వారా బాలలలో లలితకళా పట్ల ఆసక్తిని ప్రోత్సహిస్తున్న బాలకుటీర్ ను పి.బాలమోహన్ దాస్ అభినందించారు. వాడ్రేవు చిన వీరభద్రుడు చేతుల మీదుగా మాలతీ ప్రమదా సాహితీ పురస్కార గ్రహీత శ్రీమతి.దేవనపల్లి వీణావాణి కి రూ.25 వేల నగదు, జ్ఞాపికను, ప్రతిభా పల్లవం పురస్కార గ్రహీత చిరంజీ పోలవరపు సాధ్యకు రూ.పదివేల నగదు, జ్ఞాపికను అందించారు. ఈ రోజు మానవ హక్కుల దినోత్సవమని గుర్తు చేస్తూ, మంగాదేవి ప్రకృతి వాత్సల్యాన్ని వాడ్రేవు చిన వీరభద్రుడు కొనియాడారు. బాల కుటీర్ కార్యదర్శి డా.మంగాదేవి ప్రభావతిని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ, అందరూ కలిసిక ట్టుగా పని చేస్తే అసాధ్యాన్ని సుసాధ్యం చేయ వచ్చునని ప్రసంగించారు. బాలలలో సృజనాత్మక శక్తిని పుస్తకాల ద్వారా పెంచా లని, తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకునే అవకాశం పిల్లలకు ఉండాలని కె. సురేష్,పి. భాగ్యలక్ష్మి తమ ఆశను వ్యక్తపరి చారు. సంగీతాశక్తి కలిగిన బాలలు వ్యక్తి నుంచి వ్యవస్థగా మారుతారని దేవనపల్లి వీణా వాణి ప్రసంగిం చారు. జట్టుగా విద్యార్థులను ఏర్ప రచి ఆటలా, పాట లా చదువును చక్కగా నేర్పవ చ్చని డా.సి.పి.ప్రసాద్ కవిత ద్వారా వివరించారు. రాష్ట్రస్థాయి సంగీత, సాహిత్య పోటీలను నిర్వహించి విజేతలకు ఉచిత రీతిన సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని కార్యదర్శి మంగాదేవి,సహకార్యదర్శి జయశ్రీ సి.ఏ.ఓ. రఘురాం, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పర్య వేక్షించారు.

# వివి ఐటిలో ఘనంగా ప్రారంభమైన బాలోత్సవ్2023



పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రపంచ తెలుగు బాలల పండుగ వివిఐటి బాలోత్సవ్ 2023 వేడుకలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి 14 వేలకు పైగా పోటీదారులతో ప్రారంభమైన బాలోత్సవ్ 20 అంశాలు 61 విభాగాలలో మూడు రోజులపాటు 30 వేదికలపై పై వేరువేరుగా నిర్వహించబడునని వి వి ఐ టి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు ఉత్సవాలను వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ కొత్తగూడెం బాలోత్సవ్ వ్యవస్థాపకుడు వాసిరెడ్డి రమేష్ బాబు నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంతి రిజిస్టర్ డాక్టర్ రావెల సాంబశివరావు అమెరికన్ ప్రొఫెసర్ డాక్టర్ దండు శివరామరాజు గాలిలోనికి బెలూన్లను ఎగురవేసి ప్రారంభించారు వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఆనందంగా ఉండాలని చుట్టుపక్కల వారు ఆనందంగా ఉంటే మనందరం ఆనందంగా ఉంటామని తెలిపారు వాసిరెడ్డి రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులలో మీ నైపుణ్యాలను సృజనాత్మకతను ఆలోచనలను పెంపొందించేందుకే బాలోత్సవ్ పోటీలు దోహదపడతాయని జీవితంలో ఇతర అంశాలపై అవగాహనను బాలోత్సవ్ వంటి పోటీలలో పాల్గొనడం ద్వారా పెంచుకోవచ్చని అన్నారు డాక్టర్ రావెల సాంబశివరావు మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపు ఓటములు ముఖ్యం కాదని ఆటలలో పాల్గొనడం ముఖ్యమని తెలిపారు డాక్టర్ దండు శివరామరాజు మాట్లాడుతూ విభిన్న ప్రాంతాల నేపథ్యానికి చెందిన పిల్లలు ఒకచోటకు చేరడం ద్వారా వారిలోని సృజనాత్మకత నైపుణ్యాలు పెరుగుతాయని చురుకుదాంతో వ్యవహరిస్తారని అన్నారు

# నాయీబ్రాహ్మణులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి



గుంటూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ఈ గ్రామంలో పై రాష్ట్ర వ్యాప్తంగానాయీబ్రాహ్మణులపై దాడులు హత్యలు అత్యాచార యత్నాలు అధికమవుతున్న దృష్ట్యా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు లాంటి రక్షణ చట్టాన్ని నాయీ బ్రాహ్మణుల కు వర్తింప చేయాలని బాపట్ల జిల్లా ఎస్పీ ని కలిసిన సందర్భంలో వినతిపత్రం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల బాపట్ల జిల్లా భవనం వారిపాలెం నాయీబ్రాహ్మణ వాసి సివిల్ ఇంజనీర్ ఇంటూరి జగదీష్ హత్య కేసులో ప్రధాన కారకురాలైన మోదుగుల నాగమణి ని ఎఫ్ ఐ ఆర్ లొ చేర్చి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబం సభ్యులకు రక్షణ కల్పించి తగు న్యాయం చెయ్యాలని పేర్కొన్నారు. కుటుంబానికి ప్రధాన జీవనధారమైన జగదీష్ హత్య కు గురి అవటం వలన కుటుంబం లొ ఒకరికి ప్రభుత్వం ఉపాధి కల్పించాలని, ఇలాంటి సంఘటనలు పునవృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నర్సింహారావు బాపట్ల ఎస్ పి ని సోమవారం నాడుకలసి కోరారు. ఎస్ పి ని కలసిన వారిలో నాయీబ్రాహ్మణ జేఏసీ నాయకులు టి హరనాథ్ బాబు బాధిత కుటుంబ సభ్యులు ఇంటూరి ధన లక్ష్మి, కోటేశ్వరరావు తదితరులు వున్నారు.

# దుగ్గిరాల మండలంలో జోరుగా చర్చలు

దుగ్గిరాల మేజర్ న్యూస్ : మంగళగిరి శాసనసభ్యులు తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) సోమవారం ఉదయం ఐబీఎన్ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించడంతో దుగ్గిరాల మండల గ్రామాల్లో జోరుగా. చర్చలు. కొనసాగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసినట్లు ప్రకటించడంతో మండలలోని నాయకుల్లో కార్యకర్తలలో పలు విధాలుగా చర్చలకు తావిస్తోంది. స్పీకర్ ఫార్మేట్లో ఓ ఎస్ డి కి రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు ,తన రాజీనామాకు కారణాలను త్వరలో తెలుపు.తానని స్పష్టం చేయడంతో. మండలంలో చర్చలకు. తా విస్తుంది. అధిష్టానం పై తీవ్ర మనస్థాపానికి గురై రామకృష్ణారెడ్డి రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు గా. ఆ నోట ఈ నోట వినవస్తుంది. ఎమ్మెల్యే ఆర్కే కు వ్యతిరేక వర్గ నాయకులు అందరూ సమావేశమైన మరుసటి రోజునే రాజీనామా నిర్ణయం తీసుకోవడం పెద్ద చర్చ నీ యాంశంగా మారింది. 2014, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణారెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 లో.టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ పై గెలుపొందిన నేపథ్యంలో ఆయనకు మంత్రి పదవి వస్తుందని ఊహించిన మంత్రి పదవి రాకపోవటం ఎమ్మెల్యే ఆర్కేని కొంత మనస్థాపానికి గురిచేసిందనే. వాదన పలువురు నోట వినవస్తుంది. దీనికి తోడు 20 24లో జరుగునున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆర్కేకు అసెంబ్లీ సీటు లేదని ఊహాగానాల. నేపథ్యంలో నే ఆర్కె రాజీనామా. చేశారనే విషయం కార్యకర్తల నోట వినవస్తుంది. ఏది ఏమైనా ఎమ్మెల్యే ఆర్కే రాజీనామా ప్రకటన దుగ్గిరాల మండలంలో. ప్రకంపనలు సృష్టిస్తుంది. ఆర్కే రాజీనామాతో.మంగళగిరి నియోజకవర్గంలోని పలువురు. వ్యక్తిగతంగా రాజీనామాలు సమర్పించారు .ఆర్కే రాజీనామాకు మద్దతుగా దుగ్గిరాల మండలంలో రాజకీయ నాయకుల కార్యకర్తలలో చర్చలు కొనసాగుతున్నాయి ,కానీ మద్దతుగా మాత్రం ఇప్పటివరకు ఎవరు రాజీనామా చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ఎమ్మెల్యే ఆర్కే పదవికి పార్టీకి రాజీనామా చేయడంతో మాజీ ఎమ్మెల్యే కమల, గంజి చిరంజీవిలు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో కలిసినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా గత రెండు పర్యాయలు ఎమ్మె ల్యేగా గెలుపొందిన ఆర్కే వ్యక్తిగత కారణాలు దృష్ట్యా రాజీనామా చేశార నే వార్తలు. రావడంతో మండలంలో రసవత్తరముగా చర్చలు కొనసాగు తున్నాయి.

# అక్రమ వసూళ్లను అడ్డుకోవాలి



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండలం పెదకాకాని గ్రామపంచాయతీ ఏరియాలో పంచాయతీ రహదారులపై అక్రముగా దౌర్జన్యంగా వాహనాలకు టోల్గేట్ ఫీజు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవలి అని పెదకాకాని గ్రామ ఉపసర్పంచ్ వలివేటి మురళి కృష్ణ ఆధ్వర్యంలో పలువురు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పంచాయతీ ఈవోకు ఫిర్యాదు చేశారు అక్రమ వాసులకు పాల్పడుతున్న వారిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టి వారు వసూలు చేసిన ఫీజును గ్రామపంచాయతీకి జమ చేయాలని కోరుతూ సంయుక్త అధికారులకు స్పందన ద్వారా ఫిర్యాదు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు ఫిర్యాదు చేసిన వారిలో కుక్కల మల్లికార్జునరావు రామకృష్ణ దర్శి భాస్కరరావు బాబు గోపి తదితరులు ఉన్నారు.

# కవి ప్రజ్ఞాచారికి సత్కారం



తెనాలిరూరల్, మేజర్ న్యూస్: ఆదివారం విజయ వాడ బాలోత్సవ్ భవన్ లో తెలుగు వెలుగు సాహితీ వేదిక నిర్వహించిన జాతీయ స్థాయి సంగీత సాహిత్య నృత్య సాంస్కృతిక కార్యక్రమాలలో కొలకలూరు గ్రామానికి చెందిన విశ్వ కవి సామ్రాట్ గుర్రం జాషువా ప్రియ శిష్యుల మధురకవి నూతక్కి అబ్రహాం కుమారుడు సాహితీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞా చారి పాల్గొన్నారు. సంస్థ గతంలో నిర్వహించిన తెలుగు కవితల పోటీలలో విజేతగా నిలిచిన ప్రజ్ఞా చారికి ఈ మేరకు ఆహ్వానం పలికి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర బి.జే.పి. ఉపాధ్యక్షులు శ్రీ చందు సాంబ శివ రావు, సంస్థ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్, పద్మ భూషణ గుఱ్ఱం జాషువ స్మారక కళా పరిషత్ అధ్యక్షులు పెద్దేటి యోహాను,కవి వ్యాఖ్యాత గంగి శెట్టి రమేష్ తదితర ప్రముఖ సాహితీ సేవకుల చేతుల మీదుగా ప్రజ్ఞా చారి జ్ఞాపిక ప్రశంసాపత్రం అందుకుని దుస్సాలువాతో సత్కరించారు.

# ప్రొద్దుటూరు అమ్మవారికి "సారె" సమర్పించడం సంతోషాన్నిచ్చింది - కొత్తూరి



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రొద్దుటూరులోని శ్రీ కన్యకారమేశ్వరి అమ్మవారికి "సారె" సమర్పించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని గంటలమ్మ చెట్టు వీధిలో కొలువుదీరిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన అధ్యక్షులు కొత్తూరి కొత్తూరి వెంకట నరసింహారావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శతాబ్దన్నర కాలంగా భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా కొలుచుకుని పూజలు అందుకుంటున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన పాలక వర్గం నేతృత్వంలో, అమ్మ వారి ఉత్సవ సేవకులతో రెండు బస్సుల్లో పవిత్ర ఆధ్యాత్మిక యాత్ర నిర్వహించామని తెలిపారు. పొద్దుటూరు ఆలయ పాలక వర్గ సభ్యులు అమ్మ వారికి సమర్పించడానికి తెచ్చిన పసుపు,కుంకుమ,చీరెతో పాటు 54 రకముల విశిష్ట పూజా కైంకర్యము లు సారె ను దేవస్థాన సంప్రదాయ పద్దతిలో స్వాగతం పలికారు. అనం తరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. మేళ తాళాలతో, మహిళల కోలాటాల నడుమ అమ్మవారి సారెను ఊరేగింపుగా తోడ్కొని వెళ్లారు. ఈ సంద ర్భంగా అమ్మవారి కృపా కటాక్షములతో రాష్ట్ర ప్రజ లు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని వెడుకున్నట్లు నరసింహారావు తెలిపారు. అమ్మవారి దర్శన అనంతరం మహానందిస్వరుడు,వీరభద్ర స్వామిల ఆలయాల్లో పూజలు జరిపారు. ఈ యాత్రలో కార్యదర్శి తెల్లాకుల లక్ష్మీ గురుప్రసాద్, కోశాధికారి పెనుగొండ శ్రీనివాసరావు, డోగిపర్తి సుజాత, కొత్తూరి రత్నకుమారి,తెల్లాకుల సీత,పెనుగొండ లక్ష్మి,సేవా కార్యక్రమ సభ్యులు పాల్గొన్నారని వెంకట నరసింహారావు తెలిపారు.

# గుంటూరులో ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ బీజేపీ మహా ధర్నా



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : బిజెపి జిల్లా అధ్యక్షులు వనమ నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని డ్రైనేజీ వ్యవస్థ, గుంతల రోడ్లు, కుక్కల బెడద, దోమల బెడద, మురుగునీరు పలు ప్రజా సమస్యలపై కార్పొరేషన్ కార్యాలయం ఎదుట పెద్దయెత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు పాల్గొన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ శనక్కాయలు ఉమాశంకర్ పలువురు బిజెపి నేతలు.. సమస్యలపై నగర మేయర్ కమిషనర్ను కలవడానికి అనుమతి నిరాకరించడంతో కార్పొరేషన్ కార్యాలయం గేటు ముందు బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్న సందర్భంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ బయటికి వచ్చి నగరంలోని సమస్యలకు సంబంధించి వినతిపత్రాన్ని స్వీకరించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ సుందర్ రామిరెడ్డి కలుషిత నీటి గురించి వివరణ ఇచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రజా సమస్యలు పట్టకుండా ప్రజా ప్రతినిధులు కాలం వెళ్లబుచ్చుతున్నారని అలాగే అధికారులు కూడా ప్రజా ప్రతినిధులకు అనుకూలంగా పనిచేయటం జరుగుతుంది గానీ నగరంలో అభివృద్ధి మాత్రం జరగటం లేదు దోమలు బెడద, కుక్కల బెడద, మురుగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లన్నీ గుంతల మయం, వాన వస్తే రోడ్లన్నీ స్విమ్మింగ్ ఫుల్ అవ్వటం, కరెంటు స్తంభానికి వీధిలైట్లు వెలగకపోవడం ఇన్ని సమస్యలు ఉన్నాయని తెలిసి కూడా ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల్ని గాలికి వదిలేసి దర్జాగా తిరుగుతున్నారు. అమృత జలాల పేరు చెప్పి మురుగునీరు ప్రజలకు సరఫరా చేస్తున్నారని, స్వచభారత్ కింద కేంద్ర ప్రభుత్వం అనేక నిధులు ఇస్తుంటే గుంటూరు నగరాన్ని అపరిశుభ్రత గా తయారు చేస్తున్నారు అని కనీసం కార్పొరేషన్ అధికారులు కూడా నగరంలోని సమస్యలను కూడా పట్టించుకోకుండా ఉంటున్నారు. కనీసం ప్రజలు వచ్చి వారిని కలిసి వారి బాధలను వారి సమస్యలను చెప్పుకోవటానికి కూడా అవకాశం ఇవ్వటం లేదు. ఇలాగే జరిగితే రానున్న రోజుల్లో ప్రజలు వారికి బుద్ధి చెప్పే రోజు వస్తుంది అని ఈవిషయాన్నీ ప్రజాప్రతినిధులతో పాటు కార్పొరేషన్ అధికారులు కూడా గుర్తుంచు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు ఈదర శ్రీనివాస రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతి రావు, వైవీ సుబ్బారావు, ఉపాధ్యక్షులు పద్మనా భం సుగుణ, అవును రాము, కార్యదర్శులు ఏలూరి లక్ష్మీ, మేరీ సరోజిని, మార్తా నరేంద్ర, మోర్చా అధ్యక్షులు దారా అంబేద్కర్, నరేంద్రషా, తులిమిల్లి శ్రీనివాస్, మీడియా సెల్ రాష్ట్ర కో కన్వీనర్ వెలగలేటి గంగాధర్, మోర్చాల రాష్ట్ర నాయకులు పాందురంగ విట్టల్, రాయ నాగేశ్వ రరావు, బొల్లాప్రగడ శ్రీదేవి, కోలా రేణుకాదేవి, రాకేష్ జీ, తాను చింతల అనీల్, పత్తిపాడు అసెంబ్లీ కన్వీనర్ కన్నా రవి దేవరాజ్, మండల అధ్యక్షులు రామచంద్ర రావు, సాంబయ్య, లంక రవి, నాయకులు రాజేష్ నాయు డు, రాచుమల్లు భాస్కర్, ప్రతాప్ ప్రసాద్, జితేంద్ర గుప్తా, అంకాల శ్రీను, కొక్కెర శ్రీనివాస్, కామేపల్లి వెంకటేశ్వర్లు, శివారెడ్డి, సుకన్య, నాగమల్లేశ్వరి, రమణ, పురుషోత్తం, వెంకట్, దుర్గాప్రసాద్, స్టాలిన్, నాదెండ్ల రమేష్, చిలకా సాంబయ్య, మంజునాథ తదితరు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం



పెదకాకాని మేజర్ న్యూస్ : కార్తీకమాసము చివరి సోమవారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాల బావి వద్ద పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగణములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు నిర్వహించినారు. అనంతరము శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్మైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ అధికారులు, పాలకమండలి వారు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన క్యూలైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్పితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు. కార్తీకమాస చివరి సోమవారము భక్తులతో ఆలయము కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ ప్రాంగణములో అధిక సంఖ్యలో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళముల తో ప్రదక్షణలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. పోలీసు, ఫైర్, వైద్యశాఖ, పంచాయితీ శాఖ వారు సహాయ సహాకారములు అందించినారు. పెదకాకాని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరు సురేష్ బాబు శాంతి భద్రతలను స్వయముగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చివరి సోమవారము వివిధ సేవా రుసుముల ద్వారా రూ. 9,25,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ సహాయకమీ షనరు యన్. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్తీకమాస పర్వదినములలో ఆలయము నందు ప్రత్యేక సేవలు అందించిన వివిధ శాఖల అధికారులకు, సిబ్బం దికి, సేవాసమితి సభ్యులకు ఆలయ సహాయకమీ షనరు శ్రీ యన్.శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. ఆదివారము ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ దేవస్థానమునకు విచ్చేసినారు. ఆలయ సహాయ కమీషనరు యన్.శ్రీనివాసరెడ్డి, పాలక మండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివ శంకరరావు, పాలకమండలి సభ్యులు గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తికి ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోఛ్ఛారణల నడుమ మేళతాళములతో సాదర స్వాగతము పలికినారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి పాల్గొన్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద ఆశ్వీరవచనము అనంతరము ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తికి శ్రీస్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి ప్రసాదము ఆలయ సహాయకమీషనరు యన్.శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు అందజేసినారు. మంగళవారము కార్తీకమాస అమావాస్య సందర్భముగా రాహుకేతు గ్రహ పూజలు చేయించుకొనుటకు ఉదయం గం.5.00 నుండి భక్తులకు ఆవకాశం కల్పించటమైనది కావున భక్తులు సదరు ఆవకాశము వినియోగించుకొనవలసినదిగా ఆలయ సహాయకమీషనరు యన్.శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# రానున్న ఎన్నికల్లో తాడికొండ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ విజయకేతనం - కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో తాడికొండ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ విజయకేతనం ఎగుర వేయనున్నదని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ సోమవారం ఉద్ఘాటించారు ఆయన విలేక రులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే తాడికొండ నియోజకవర్గం పటిష్టంగా ఉందన్నారు ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనపై విశ్వాసంతో ఉన్నారని తెలియజేశారు రాజధాని ప్రాంతంలో 34 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు ఒక్కసారిగా ఇన్ని వేల మందికి రాజధాని ప్రాంతంలో లక్షలాది రూపాయలు విలువచేసే స్థలాలను కేటాయించడం ప్రపంచ చరిత్రలోనే రికార్డుగా పేర్కొన్నారు పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి దమ్ము ధైర్యంగా నిజాయితీగా నిలబడి ఎన్ని అవాంతరాలు వచ్చినా చెప్పింది చేసి తీరుతారని నిరూపించారు అన్నారు ప్రతి ఇంటికి లక్ష నుండి 15 లక్షల వరకు లబ్ధి చేకూర్చే విధంగా సంక్షేమాన్ని అందించి ప్రపంచ రికార్డ్ సృష్టించారని తెలియజేశారు తెలుగుదేశం పార్టీ పేదలకు ఇళ్ళ స్థలాలిస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని టిడిపి మోకా లడ్డిన సీఎం వెనుతిరుగక అనుకున్నది సాధించారని చెప్పారు పేద ప్రజల హృదయాలలో ఆయన గూడుకట్టుకున్నారని తెలియజేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు పార్టీ విజయానికి దోహద పడతాయి అన్నారు నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చారని చెప్పారు ఎవరైతే లబ్ధి పొందలేదో గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా వారిని గుర్తించి జగనన్న సురక్ష కార్యక్రమంలో వారికి లబ్ధిని చేకూర్చారని తెలియజేశారు అదే విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్రంలో ఎవరు కూడా అనారోగ్యంగా ఉండకూడదని భావించి ప్రతి ఇంటిని జల్లెడ పట్టి వైద్యాన్ని అందించడమే కాకుండా ఉచితంగా మందులు పంపిణీ చేశారని చెప్పారు తాడికొండ నియోజకవర్గంలో తమ పార్టీ నాయకులు కార్యకర్తలు అలుపెరుగని పోరాటం చేసి ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చారని తెలియజేశారు ప్రభుత్వం చెప్పిన ప్రతి దానిని నెరవేర్చారని అందువలన పార్టీ పటిష్టంగా ఉందని చెప్పటానికి సందేహం లేదన్నారు ఇటువంటి కార్యక్రమాలు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో చేసినందువలన అక్కడ గెలుపు నల్లేరు మీద నడక వంటిదని పేర్కొన్నారు

# మంగళగిరి వైకాపాలో రసవత్తర రాజకీయం..ఆర్కే కు చెక్

మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి నియోజకవర్గంలో వైకాపా రాజకీయం రసవత్తరంగా మారింది. రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారిన మంగళగిరి నియోజకవర్గంలో అధికార పార్టీ లొని నేతలు స్వపక్షంలోనే మనుగడ పోరు బాట పట్టారు. నిరీక్షణ ఫలించే దిశగా అడుగులు పడ్డాయి. ఇరువర్గాల మధ్య పైకి ఐక్య అంటూ గంభీరంగా ఉన్న లోపల మాత్రం రగలిపోతున్న పరిస్థితులు నెలకొన్నాయి. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ వైకాపా అధ్యక్షునిగా నియామితులైన వేమారెడ్డి, ఎమ్మెల్యే ఆర్కే ను కలిసేందుకు యత్నించగా, అవకాశం ఇవ్వలేదని సమాచారం. నగర అధ్యక్షునిగా వేమారెడ్డిని ప్రకటించిన కొన్ని రోజులకు మంగళగిరి, తాడేపల్లి పట్టణ, రూరల్ పార్టీ అధ్యక్షులను అధిష్టానం ప్రకటించింది. ఇది మరింత అగ్గి రాజేసింది. వైకాపా అధిష్టానం వైఖరి పై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. నగర పాలక పార్టీ అధ్యక్షుడినిగా నియామించిన తరువాత, కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి, మంగళగిరి, పట్టణ, రూరల్‌లో మండల అధ్యక్షులను ఎలా నియామిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇది నియోజకవర్గంలోకాక, రాష్ట్రంలోనే ప్రధాన చర్చ గా మారింది. ఈ నేపథ్యంలో అధివారం తాడేపల్లి బైపాస్ రోడ్డు జెస్ట్ బేకరీ వద్ద ఎంటిఎంసి నగర వైకాపా కార్యాలయంను ప్రారంభిన వేమారెడ్డి, నగర పరిధిలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. వేమారెడ్డి వర్గీయలుతో పాటు, ఆర్కే వైఖరికి మనస్థాపం చెందిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వేమారెడ్డి ఎదుట ఏకరువు పెట్టుకున్నారు. ప్రతి కార్యకర్తకు అండగా వుంటానని వేమారెడ్డి ప్రకటించటంతో పాటు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తానని సమస్యలు పరిష్కారంకు అధికార యంత్రాంగంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. పార్టీ అభ్యునతి కోసం దశ దిశ లేని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పెద్ద దిక్కుగా మారి ముందడుగు వేశారు. కార్యాలయ ప్రారంభోత్సవం, కార్యకర్తల సమావేశంకు కీలక నేతలు గైర్హాజరైయ్యారు. వారిలో ఎంపి ఆయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పరిశీలకులు రాజనారాయణ, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, మాజీ ఎంపిపి మున్నంగి గో పిరెడ్డి, తదితరులు ఉన్నారు. ఎన్నికలు మూడు నెలల ముందు మాజీ ఎంపిపి, ఎంటిఎంసి వైకాపా అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి వర్గీయులు దూకుడు పెంచారు. గత కొనేళ్లుగా ఎమ్మెల్యే ఆర్కే, వేమారెడ్డి వర్గాల మధ్య వర్గపోరు కొనసాగుతుంది. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు నియోజకవర్గ పరిధిలోని కీలక నేతలు ఎమ్మెల్యే ఆర్కే దూరంగా పెట్టటంతో మిన్నకుండిపోయారు. ఆర్కే గెలుపుకు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు నేడు ఎమ్మెల్యే వైఖరితో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అంది వచ్చిన అవకాశాలను ధోరకపుచ్చుకుంటున్న టిడిపి, వైకాపా కంచుకోటను బద్దలు కొట్టేందుకు పక్కా ప్రణాళికతో గేట్లు తెరిచింది. ఎమ్మెల్యే ఆర్కేకు సీటు లేదని బలమైన వాదన వినిపిస్తుండగా, మరొ పక్కఆర్కేనే నేను పోటీచేయను అన్నారనే మాట జోరుగా నియోజకవర్గంలో ప్రచారం జరుగుతుంది. జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మంగళగిరి వైకాపా ఎమ్మెల్యే సీటు బీసీలకు ఇవ్వాలని బలమైన వాధన వినిపిస్తుంది. అందుకు అనుగుణంగా మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, 2014 ఎన్నికలలో టిడిపి అభ్యర్ధిగా పోటీ చేసి ఆర్కే పై 12 ఓట్లతో ఓడిన మాజీ మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి లు సీటుపై దృష్టిసారించారు. ఆర్కేపై వ్యతిరేకత, టిటిడి బోర్డు మెంబర్ గా పని చేసిన కాండ్రు కమల 2019 ఎన్నికలకు ముందు టిడిపి లో చేరి, రాజీనామా చేసి వెంటనే వైకాపాలో చేరా రు. ఆర్కే గెలిచిన తరువాత కమలను కార్యక్రమా లకు దూరంగా పెట్టారు. 6 నెలలు మాత్రమే ఆఫ్కో చైర్మన్ గా పని చేశారు. ఎమ్మెల్యే ఆర్కే వెంట తిరుగుతూనే, బీసీ కార్డు పనిచేస్తే టిక్కెట్ తనకు వచ్చేందుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకునే దిశగా గంజి చిరంజీవి అడుగులు వేస్తు న్నారు. ఆర్కే, ఆయోధ్య రామిరెడ్డి, పేర్లు కూడ నియోజకవర్గంలో బలంగా వినిపిస్తున్నాయి. అధి ష్టానం నిర్ణయం కోసం పార్టీ శ్రేణులు ఎదురుచూ స్తున్నారు. ఆర్కేకు సీటు ఇస్తే నియోజకవర్గ వైకాపా లో ఊహించని పరిణామాలు నెలకొనే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నా రు. ఈ నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే ఆర్కే పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. అధి ష్టానం నిర్ణయం తెలియాల్సి వుంది.

# యువగళం ప్రజా గల మైంది - మొహమ్మద్ నసీర్




గుంటూరు, మేజర్ న్యూస్ : బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగ గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 11వ డివిజన్లో ఆనందపేట ప్రాంతం లో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను వివరిస్తూ విస్తృతంగా టీడీపీ నాయకులు జనసేన నాయకులు తో కలిసి ప్రచారం చేస్తున్న గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇన్చార్జ్ మొహమ్మద్ నసీర్ గారు ఈ క్రమం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనా యకుడు నారా లోకేష్ గారి యువ గళం పాదయాత్ర 3000 %ఎఎ% చేరుకున్న సందర్భంగా డివిజన్ నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసారు ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడు తూ రాష్ట్ర యువత భవిష్యత్తు కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ అన్ని వర్గాల ప్రజల సమస్యలును తెలుసు కుంటూ ప్రజాబ లంతో ముందుకు సాగుతున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి యువగళం పాదయాత్ర 219 రోజుల్లో 3000 %ఎఎ% విజయవంతంగా చేరుకుందని రాష్ట్ర భవిష్యత్తును మార్చడానికి ఈ యువగళం పాదయాత్ర అని ప్రతి ఒక్కరిలో చైతన్యం నింపుతూ సాగుతున్నదని యువనేత నారా లోకేష్ గారు ఏ నియోజకవర్గంలో అడుగుపెట్టిన వైసిపి నాయకుల వెన్నుల్లో వణుకు పడుతుందని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతున్నారని యోగలం పాదయాత్ర పూర్తి అయ్యేసరికి వైసిపి ప్రభుత్వం పూర్తిగా కనుమరిగా అయిపోతుందని తెలియచేసారు ఈ కార్యక్రమం లో టీడీపీ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఉస్మాన్, పఠాన్ జమీర్, మజారుద్దీన్, బసల నాగ మల్లికా, ముజీబ్ బేగ్,రెహమాన్ బేగ్, బడా ఇలియాజ్, షైక్ ఇర్ఫాన్, అదిల్, చోట ఇలియాజ్, వెంకట్రావు, ట్రయిలర్ జానీ, జానీ బాషా, యల్లవుల అశోక్, షేక్ ఖలీల్,రియజ్, రియాసత్, జఫ్రుల్లా, మహంకాలి నరసింహ, కిరణ్,రావు, sd అన్వర్, రబ్బానీ, అఫ్రోజ్, మురళి తదితరులు పాల్గొన్నారు

# టిడ్కో లబ్దిదారులకు న్యాయం చేయండి - కోవెలమూడి రవీంద్ర

గుంటూరు, మేజర్ న్యూస్ : గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు కేటాయించిన గృహాలను వివిధ కారణాలతో తొలగించారని, దీని వలన లబ్ధిదారులు ఆర్ధికంగా నష్టపోయారని, కాబట్టి లబ్ధిదారులకు న్యాయం చేయాలని మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర (నానీ) డిమాండ్ చేసారు. సోమవారం జరిగిన సాధారణ మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.... గుంటూరు నగరంలో టిడిపి కార్పొరేటర్లు గెలిచిన చోట్ల "మమల్ని,ప్రజల్ని మభ్యపెట్టటానికి " అభివృద్ధి పనులు మంజురు చేశామంటూ ఊదరగోడతారు. వాస్తవంలో బొచ్చ సిమెంట్ వేసిన పాపాన పోవటం లేదు. ఉదాహరణకు లక్ష్మీపురం మెయిన్ రోడ్డు మంజూరు అయ్యి, పనులకు శంకుస్థాపన చేసి కూడా 6 నెలలు కావస్తుంది. కాని ఇప్పటివరకు గుత్తేదారు పనులు మొదలు పెట్టటం లేదు. దీని మీద మిమ్మల్ని అడిగితె వారి మీద చర్యలు తీసుకుంటాము, బ్లాక్ లిస్టు లో పెడతామన్నారు. ఇప్పటివరకు మీరు ఎంత మంది కాంట్రాక్టర్ల మీద చర్యలు తీసుకున్నారు. తీసుకున్న తరువాత ఆ పనుల గతి ఏమిటని కోవెలమూడి రవీంద్ర (నానీ) నిలదీశారు. 2019 ఫిబ్రవరి ముందు అర్హులయిన లబ్దిదారులకు డబ్బు కట్టించుకొని, గృహాలు కేటాయించి, వారి చేత గృహ ప్రవేశం చేయోన్నారు. కానీ 04.11.2019న జి ఓ ద్వారా మీరు వారిని ఎలా అనర్హులుగా ప్రకటించారు. టిడ్కో ఇళ్ళు లబ్దిదారులు అందరూ దిగువ మధ్య తరగతి ప్రజలే అధికంగా ఉన్నారు. వారిలో కుడా అన్ని పార్టీల వారు ఉంటారు. ప్రతిరోజు కూలి నాలి చేసుకొని బ్రతికే ప్రజలు ఒక సొంత గూటి కోసం తమ శక్తికి మించి వడ్డిలకు తెచ్చి డిడిల రూపంలో 500 మొదలు కొని 1 లక్ష రూపాయలు ప్రభుత్వానికి చెల్లించారు. కావున అనర్హులుగా ప్రకటించిన వారికి మరలా ఇల్లు కేటాయించి న్యాయం చెయవలెను. లేని పక్షంలో రద్దు చేసి 4 సంవత్సరాలు గడిచినను, వారూ కట్టిన డిపాజిట్ డబ్బులు తక్షణమే వాపస్ ఇచ్చి ప్రజలకు న్యాయం చేయాలనీ కోరుతున్నాము. ముందస్తు ప్రణాళిక లేకుండా క్లీన్ ఆంధ్రప్రదేశ్ ప్రోగ్రాం పెట్టి 220 ఈ ఆటోలు తీసుకోచ్చి, ఇప్పుడు 102 ఆటోలు నడుపుతున్నారు. లక్ష్యానికి తగ్గట్లు వాహనాలను కొనుగోలు చేయ లేదు. గార్బేజి కలెక్షన్ పాయింట్స్ ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. దీని వలన ఈ – ఆటోలు చెత్తను నాయుడు పేట డంపింగ్ యార్డ్ కు తీసుకొని వెళ్తున్నాయి. కానీ కొన్ని ఆటోలు అంత దూరం వెళ్ళలేక మధ్యలోనే ఆగిపోతున్నా యి. కాబట్టి ప్రచార ఆర్భాటాలు మాని, ప్రజాధనాన్ని సద్వినియోగం చేయండని అధికారులను కోరారు. ఈ సమావేశంలో టీడీపీ కార్పొరేటర్లు అందరు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను నమ్మించి వంచించిన జగన్




గుంటూరు, మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య కార్మికుల జీవితాల్లో వెలుగులు తెస్తానంటూ ప్రతిపక్ష నేతగా నాడు అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆ మాటే మరచిపోయాడని , నమ్మించి వంచించిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కార్మికులు ఎప్పటికీ క్షమించరని కార్మిక సంఘ జే ఏ సీ సభ్యులు సోమి శంకరరావు అన్నారు. కార్మి కుల సమస్యల పరిష్కారనికై ఈ నెల 27 నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మెకు జే ఏ సీ పిలుపునిచ్చిం దన్నారు. పారిశుద్ధ్య కార్మికుల, ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సోమ వారం కార్మిక జే ఏ సీ, జనసేన, టీడీపీలు నగరపాలక సంస్థ ఎదుట పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ సందర్భంగా నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి అవగాహనాం౼ాహిత్య, నిరంకుశ పాలనతో పారిశుద్ధ్య కార్మికుల జీవితాల్లో అంధకారం నెలకొందని విమర్శించారు. కార్మికులు చేస్తున్న పనికి వారి కాళ్ళు మొక్కినా తక్కువే అంటూ జాలి, ఆప్యాయత ఒలకబోసిన జగన్ అధికారంలోకి రాగానే వారి సంక్షేమాన్ని గాలికొదిలేసారని మండిపడ్డారు. పారిశుద్ధ్య కార్మి కులకు నెలకు లక్ష రూపాయలిచ్చినా తక్కువేనం టూ చెప్పిన జగన్ నాలుగున్నరేళ్లుగా కార్మికుల జీతాన్ని ఒక్క రూపాయి కూడా పెంచలేదని దుయ్యబట్టారు. వెలకట్టలేని కార్మికుల త్యాగాన్ని జగన్ చిన్న చూపు చూడటం సరైనది కాదని నేరేళ్ళ సురేష్ అన్నారు. తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇం చార్జ్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర సమయంలోనూ ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికులను మోసం చేసిన జగన్ చరిత్ర హీనుడిగా మిగిలిపోనున్నారన్నారు. కార్మికుల కన్నీళ్లు రాష్ట్రానికి శ్రేయ స్కరం కాదన్నారు. సమానపనికి సమాన వేతనం , ఉద్యోగ భద్రత వంటి న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల, ఒప్పంద ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై టీడీపీ ,జనసేన కార్మికుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని నసీర్ అహ్మద్ అన్నారు. కార్యక్రమంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్ , జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి , టీ యన్ టీ యు సీ నగర అధ్యక్షుడు నాగ గౌడ్ టీడీపీ , జనసేన పార్టీ శ్రేణులు , వీరమహిళలు పాల్గొన్నారు.










## జనసేన నేత నాదెండ్లను విడుదల చేయాలి

తెనాలి, మేజర్ న్యూస్ : విశాఖపట్నంలోని సిరిపురం జంక్షన్ నుండి విఐపి రోడ్డుకు వెళ్లే మార్గాన్ని పోలీసులు మూసేసారు. నాలుగు నెలల క్రితమే టైకూన్ సెంటర్ వద్ద రోడ్డును మూసేసారు. అయితే ఇలా హటాత్తుగా ప్రజలు ఉపయోగించే రోడ్డును మూసేయాడానికి ఇదే రోడ్డులో నిర్మిస్తున్న వైసిపి ఎంపి ఎంవివి సత్యనారాయణకి భవనమే కారణమని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఆ భవనానికి వాస్తు దోషం వుందని ఏకంగా రోడ్డునే మూసేసారని ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల ఆస్తుల అధికారులు ప్రజలు ఉపయోగించే రోడ్డును మూసేయడం దారుణమని జనసేన నాయకులు అంటున్నారు.




## కవి ప్రజ్ఞాచారికి సత్కారం



తెనాలిరూరల్, మేజర్ న్యూస్: ఆదివారం విజయవాడ బాలోత్సవ్ భవన్ లో తెలుగు వెలుగు సాహితీ వేదిక నిర్వహించిన జాతీయ స్థాయి సంగీత సాహిత్య నృత్య సాంస్కృతిక కార్యక్రమాలలో కొలకలూరు గ్రామానికి చెందిన విశ్వ కవి సామ్రాట్ గుర్రం జాషువా ప్రియ శిష్యుల మధురకవి నూతక్కి అబ్రహాం కుమారుడు సాహితీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞా చారి పాల్గొన్నారు. సంస్థ గతంలో నిర్వహించిన తెలుగు కవితల పోటీలలో విజేతగా నిలిచిన ప్రజ్ఞా చారి కి ఈ మేరకు ఆహ్వానం పలికి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర బి.జే.పి. ఉపాధ్యక్షులు శ్రీ చందు సాంబ శివ రావు, సంస్థ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్, పద్మ భూషణ గుర్రం జాషువ స్మారక కళా పరిషత్ అధ్యక్షులు పెద్దేటి యోహాను,కవి వ్యాఖ్యాత గంగి శెట్టి రమేష్ తదితర ప్రముఖ సాహితీ సేవకుల చేతుల మీదుగా ప్రజ్ఞా చారి జ్ఞాపిక ప్రశంసాపత్రం అందుకుని దుస్సాలువాతో సత్కరించారు.

## అక్రమంగా ఓట్ల తొలగింపు కోసం ఫామ్ సెవెన్ పెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండలంలో పోలింగ్ బూత్ నెంబర్లు 52,53,73,74 లలో ఆయా బూతుల్లో వ్యక్తి ఎక్కువ మొత్తంలో From 7 పెట్టిన వ్యక్తిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ స్థానిక పెదకాకాని మండలం తహసీల్దార్ కార్యాలయంలో AERO గారికి వినతి పత్రం ఇచ్చిన పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, గ్రామం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లిఖార్జున రావు, దర్శి భాస్కరరావు, ఆలపాటి ఉమా మహేశ్వరరావు, తోట నారయ్య, పాగోలు గోపి, మోర్ల సురేష్,మంజుల రామకృష్ణ, దూపాటి శివశంకర్, చిరుమవిళ్ల విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

